శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## జగన్‌ను కలిసిన విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు, ఆగస్ట్1, ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గురువారం ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఆయన కుమారుడు అభినవ్‌రెడ్డిలు తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో కలిశారు. ఈసందర్భ ంగా జగన్మోహన్‌రెడ్డితో రాబోయే రోజుల్లో తమ నియోజ కవర్గాల పరిధిలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి పార్టీ విషయాల గురించి చర్చించారు. రానున్న రోజుల్లో వైసిపి మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఏకార్యకర్త అధైర్యపడకుండా తీసుకుంటున్న చర్యల గురించి వైఎస్ జగనో ్మహన్‌రెడ్డికి తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్దిదారులకు ఆసరా



**ఇందుకూరుపేట, ఆగష్టు 1, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ భరోసా పింఛన్ దారుల జీవనానికి ఆసరాగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం, ముదివర్తిపాలెం, నిడముసలి గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. గురువారం ఉదయం మండలంలో పర్యటించిన కలెక్టర్ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు అందజేశారు. కుడితిపాలెం గ్రామానికి చెందిన పులి సుమన్ మంచం మీద నుండి కదలలేని స్థితిలో ఉన్నారు. అతనికి గతంలో రూ.6వేలు పింఛన్ మాత్రమే చెల్లించేవారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు 3వేల నుండి రూ.4వేలకు, దివ్యాంగులకు రూ.6వేలు, బెడ్‌రైడెన్ అయిన వారికి రూ.6వేలు నుండి రూ.15వేలకు పెంచడంతో సుమన్‌కు ఈ నెలలో రూ.15వేలు పింఛన్‌ను అతని ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ ఉదయం 7గంటలకే పింఛన్ అందజేశారు. ఆ గ్రామంలో 84 ఏళ్ల వృద్ధుడి యోగక్షేమాలను తెలుసుకొని అతనితో ముచ్చటించారు. గ్రామస్తులు అర్జీలు ఇచ్చి తమ సమస్యలను తెలియజేశారు. కలెక్టర్ గ్రామానికి వచ్చి పెన్షన్ అందించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుడితిపాలెం సర్పంచ్ నాయుడు సురేష్, టీడీపీ కుడితిపాలెం గ్రామ అధ్యక్షుడు అప్పాని శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు మెట్ట శ్రీనివాసులు, మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, టీడీపీ యూత్ ప్రెసిడెంట్ దొడ్ల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ వెంటనే ప్రారంభించాలి




**నెల్లూరు అర్బన్, ఆగష్టు 1, ప్రభాతవార్త :** ఎస్సీలు 20 శాతం మంది ఉన్నారని గత ఐదు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ నిధులు తన స్నేహితుడు కుమారుడు కాజేశారని మాజీ మంత్రి చింతామోహన్ నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట కొనియాడారు. గత ఐదు సంవత్సరాలలో కార్పొరేషన్‌కి రావాల్సిన నిధులు ఆపడం వల్ల ఆయన దళిత ద్రోహిగా మారాడని ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా అద్వానమైన పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందని అది కేవలం ఉంది అంటే జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వానికే దక్కిందని అని చింత మోహన్ అన్నారు. రెవెన్యూ వ్యవస్థ కూడా పాడైపోయిందని మొన్న మదనపల్లిలో రెవెన్యూ రికార్డులు తగలబెట్టేసారని దళితులకు సంబంధించిన భూములు కావడం కారణం అని, తన వైపు మూర్చుకోవడానికి చేసిన కుట్ర అని చింత మోహన్ అన్నారు. ఒకప్పుడు కలెక్టర్ ఆఫీస్ నెల్లూరు అంటే అడంగల్ ఉండేవి అవి ఏవి లేకుండా నిర్వీణ్యం చేసేసారని జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వం అని చింత మోహన్ ఖండించారు. చంద్రబాబు నాయుడు ,మొన్న ఢిల్లీకి నాలుగు సార్లు పోయి వచ్చాడని ఏదో నిధులు తెస్తాడు కేంద్ర బడ్జెట్‌లో అనుకుంటే ఇచ్చినటువంటి కేంద్ర బడ్జెట్ 0 అని 15 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందని చెప్పుకునే చంద్రబాబు అది కేవలం అప్పు అని వరల్డ్ బ్యాంక్ నుంచి ఇచ్చారని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అంటే ఏపీ అంటారని చంద్రబాబు నాయుడుకు మాత్రం ఏ అంటే అమరావతి పి అంటే పోలవరం అని అన్నారు. పోలవరానికి సంబంధించి ఇప్పటి వరకు 30,40 వేల కోట్లు ఖర్చు పెట్టారని దానికి లెక్కలు అడిగితే ఎవ్వరు చెప్పడం లేదని పయ్యావుల కేశవులు 3 లక్షల కోట్ల అప్పు అన్నారని మరి జగన్మోహన్ రెడ్డి ఏడున్నర లక్షల కోట్లు అప్పని చాలా అపనమ్మకాలు ప్రభుత్వం పైన ఈ లక్షల కోట్ల డబ్బులు తీసుకొని హవాలా ద్వారా బయట దేశానికి డబ్బు పంపిస్తున్నారని అనుమానం ఉందని దీన్ని కాంగ్రెస్ ఎపార్టీ తరపున ఖండిస్తున్నామని వెంటనే ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో హైటెన్షన్...

### పోలీసులకు,మాజీ ఆలయగౌరవాధ్యక్షులు ద్వారకకు తీవ్ర వాగ్వాదం,తోపులాట

### సమావేశాలకు అనుమతి లేదన్నా నూతన పాలకవర్గం

అక్కడే బైటాయించిన ద్వారకా..బలవంతంగా బయటకు పంపేసిన పోలీసులు





**నెల్లూరు, ఆగస్టు1 ప్రభాతవార్త-విద్య :** నవాబుపేటలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారంరాత్రి హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఆలయానికి సంబందించి నిన్న నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం గావించగా నేడు పాత పాలకమండలి సభ్యులు, ఆలయ గౌరవాధ్యక్షులు ముక్కాల ద్వారకాద్‌లు శాకాంబరి అమ్మవారి అలంకారం , ఏర్పాట్లను పరిశీలించేందుకు అక్కడకు చేరుకుంది. పాత పాలక మండలి సభ్యులు, నూతనపాలక మండలి సభ్యుల మద్య వాగ్వాదం జరుగుతున ్న తరుణంలో 2వ పట్టణ పోలీసులు ఆలయంలోని రంగ ప్రవేశం చేసి ముక్కాల ద్వారకానాథ్‌తో చర్చలు జరిపారు. చర్చలు సఫలం కాకపోవటంతో ముక్కాలకు, పోలీసులకు మద్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. గుడిలో ఎటువంటి సమావేశాలు నిర్వహించేందుక అనుమతులు లేవని, వెంటనే గుడి నుండి బయటకు వెళ్లిపోవాలి పోలీసులు హుకుం జారీ చేయగా , ప్రయివేట్ ఆలయంలో పోలీసులు ఎందుకు వస్తారని, ఆలయంలోని రావద్దు అనుచెప్పటాడికి తమకు ఎటువంటి అధికారం లేదని ముక్కాల వారిని వారించి ఆలయంలోనే బైటాయించారు.దీంతో వాగ్వాదం ముదిరి గర్షణ వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు పాత కమిటీ సభ్యులను, ముక్కాల ద్వారకానాద్‌ను బలవంతంగా ఆలయం నుండి వెలుపలికి పంపివేశారు. ఈ సందర్బంగాముక్కాల మాట్లాడుతు సుమారు 16 కోట్ల రూపాయల దాతల సహకారంతో అమ్మవారి ఆలయాన్ని పునఃనిర్మించిన గౌరవాధ్యక్షుడినైన తనకు ఆలయంలో ప్రవేశం లేదు అనటం తెలుగుదేశం అదికార మదానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. నాలుగువేల మంది పైచిలుకు సబ్యులు ఉన్న తమ ఆలయానికి కేవలం 10మంది కలిసి నూతన పాలకవర్గంగా ఏర్పడటం ఏంటని ప్రశ ్నించారు. నేడు ఆలయంలో అమ ్మవారికి శాఖాంబరి అలంకారం ఉందని, ప్రతీ ఏటా వందల రకాల కూరగాయలు, పండ్లతో అత్యంత వైభవంగా ఈ కార్యక్రమాలను తాము నిర్వహిస్తు వస్తున్నామని, దీనిని పరిశీలించేందుకు ఆలయానికి వస్తున్న తరుణంలో నూతన కమిటీ పోలీసులతో తమను అట్టుకోవటం దారుణమన్నారు. ఈ ఘటనలను యావత్ ప్రజలు వీక్షిస్తున్నారని, పోలీసులను అడ్డం పెట్టుకుని తమపై కక్ష్య సాదింపు చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. నూతన కమిటీలో ని సభ్యులు వీది రౌడీల్లా ప్రవర్తిస్తూ ఆలయ ప్రతిష్టను దిగజారుస్తున్నారని ఆవేదనవ్యక్తంచేశారు. ఇంత దాడులకు పాల్పడుతూ తమపై జులం ప్రదర్శించిన పోలీసులు, నూతన పాలక మండలి సబ్యులు ఆర్యవైశ్యులకు సమాదానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## సరుకుల ధరలతో అమ్మకం పోస్టర్లను విడుదల చేసిన




**నెల్లూరు కార్పొరేషన్,ఆగష్టు 1, ప్రభాతవార్త:** నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ రూపొందిం చిన సరసమైన ధరలకు నాణ్యమై న సరుకుల అమ్మకం పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి నారాయణ, కమిషనర్ సూర్య తేజ,డిఎస్ఓ వెంకటరమణల చేతుల మీదుగా బుధవారం కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ హాల్ ఆవిష్కరించారు.

# పండుగగా ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ

### పారిశ్రామిక అభివృద్ధితో ప్రజల ఆర్థికస్థితి మెరుగు

### రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి





**నెల్లూరు, ఆగస్టు1 ప్రభాతవార్త-విద్య :** తమ కూటమి ప్రభుత్వం అధికారంలోని వచ్చినప్పటి నుండి ప్రతినెల 1వ తేదీన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ ని ఒ పండుగలా చేపడుతున్నాయని రాష్ట్ర మున్సిపల్‌శాఖామాత్యులు పొంగూరు నారాయణ పేర్కొన్నారు. పెన్షన్ల పంపిణీ లోభాగంగా ఆయన గురువారం తెల్లవారున నగరంలోని స్థానిక పొర్లుకట్ట ప్రాంతంలోని వృద్ధ లబి ్దదారులకు పెన్షన్లను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పెన్షన్‌ను రూ.4వేలు పెంచి పంపిణీ చేస్తునా ్నమన్నారు. పేద ప్రజల ఆర్థిక స్థితి గతులు మెరుగుపడాలంటే రాష్ట్రం ప్రారిశ్రామికంగా అభివృద్ధి చెందితేనే సాధ్యమౌతుందన్నారు. గతంల తమ ప్రభుత్వం అదికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలోనే అత్యల్ప వర్షపాతం నమెదు అయ్యే అనంతపురం ప్రాంతంలో కియా సంస్థను సా ్దపించి అక్కడ ప్రజలకు జీవనోపాది కల్పించటం జరిగిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో సంక్షేమంతోపాటూ సమగ్ర అభివృద్దే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ ఫండ్ మంజూరు చేయకపోవటంతో అనేక కేంద్ర ప్రభుత్వ పదకాల నిధులు వృదా అయ్యాయని పేరొ ్కన్నారు. ఈ విధమైన తప్పులను చేస్తూ వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాబిన్నం చేసిందని దుయ్యబట్టారు. అలాగే కేవలం 5రూపాయలతో పేద ప్రజల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను ఈనెల 15నుండి ప్రారంబించనున్నామని స్పష్టంచేశారు. అనంతరం పొర్ల కట్ట ప్రాంతంలో మంత్రి పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ సూర్యతేజ, మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ అనుమతులు సులభతరం చేసేందుకు ప్రణాళికలు

### మంత్రి నారాయణ



**నెల్లూరు కార్పొరేషన్,ఆగష్టు 1, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని భవనాల నిర్మాణాలకు సంబంధించిన పట్టణ ప్రణాళికా విభాగం నిబంధనలను సులభతరం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు.నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో భవన నిర్మాణాలకు సంబధించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,కమిషనర్ సూర్యతేజ,రాష్ట్ర టౌన్ ప్లానింగ్ సిపి.దేవీ కుమారి,ఉన్నతాధికారులతో కలిసి మంత్రి గురువారం ప్రజలనుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా టౌన్ ప్లానింగ్ లో భవన నిర్మాణాల అనుమతులను సులభతరం చేసేలా చర్యలు మొదలు పెట్టామని వివరించారు.భవన నిర్మాణాలకు అన్ని అనుమతులు ఉండికూడా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర టౌన్ ప్లానింగ్ ఉన్నాతాధికారులతో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇప్పటివరకు ఉన్న 76 పెండింగ్ ఉనుమతుల్లో 40 క్లియర్ చేసామని,నెలలో రెండుసార్లు నెల్లూరు కార్పొరేషన్ లో టౌప్ ప్లానింగ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు.రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లో టైన్ ప్లానింగ్ విభాగంలో సాంకేతిక సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్నామని మంత్రి వివరించారు.నూతన భవన నిర్మాణాలు ప్రణాళికబద్ధంగా పూర్తయ్యేలా టౌన్ ప్లానింగ్ అధికారులు,సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని మంత్రి కోరారు.ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నూతన డ్రైను కాలువల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.పారిశుద్ధ్య విభాగం విధుల్లో భాగంగా డ్రైను కాలువల్లో క్రమంతప్పకుండా డీ సిల్ట్ పనులను చేపట్టాలని,పారిశుద్ధ్య నిర్వహణ పనులను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు.

**స్వర్ణాల చెరువు నెక్లస్ రోడ్డు పరిశీలన :** రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి,కమిషనర్ సూర్య తేజ లతో కలిసి మంత్రి నారాయణ స్థానిక స్వర్ణాల చెరువు నెక్లస్ రోడ్ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు,సలహాలు చేశారు.త్వరలో జరగనున్న వినాయక చవతి ఉత్సవాలకు గణేష్ విమజ్జణ ఘాట్ వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.భక్తులకు ఉత్సవ నిర్వాహకులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారుల్ని ఆదేశించారు.అదే విధంగా మరో ఆరు నెలల్లో ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డుని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.గనంలోని చిల్డ్రన్స్ పార్కు తరహాలో ఎన్టీఆర్ నెక్లెస్ రొడ్డులో పచ్చని చెట్టు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు.నగరపా లక సంస్థ అదనపు కమిషనర్ శర్మద,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్,నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి,పి.ఓ నుడా,ఆర్ డి టి పి గుంటూరు, డిటిసిపి నెల్లూరు,మేనేజర్ ఇనాయత్తుల్లా అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# దేశ చరిత్రలో పెన్షన్ల పంపిణీ ఒక చారిత్రాత్మక ఘట్టం !

### కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి, ఆగష్టు 1 ప్రభాతవార్త :** దేశ చరిత్రలో పెన్షన్ల పంపిణీ ఒక చారిత్రాత్మక ఘట్టమని, గత వైసిపి ప్రభుత్వ అరాచక పాలనతో రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు వున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పింఛను మొత్తాన్ని ఇవ్వడం జరిగిందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని 2,3,18,19 వార్డులలో గురువారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందిస్తున్న ఘనత అభివృద్ధి ప్రదాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని మొదటి నెలలోనే నెరవేర్చడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో, సిబ్బందితో కలిసి లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఒక పండుగ వాతావరణంలో పింఛన్లను అందజేస్తున్నామన్నారు. పెరిగిన పింఛన్లు అందుకుంటున్న లబ్దిదారులలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయన్నారు. సెప్టెంబరు 1వ తేదిన కావలి-తుమ్మలపెంట రోడ్డుకు శంఖుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. కావలిలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పెద్దఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు, డ్రైనేజి కాలువలలో పూడికతీత కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతి వార్డులో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ప్రజలు అపూర్వస్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమాలలో కావలి ఆర్డీవో, మున్సిపల్ స్పెషలాఫీసర్ వి.కె.శీనానాయక్, కావలి డిఎస్పీ యం.వెంకట రమణ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నేతలు శానం హరి, ఏగూరి చంద్రశేఖర్, గుండ్లపల్లి రమణయ్య, తోట వెంకటేశ్వర్లు, సన్నిబోయిన కమల్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, మందా కిరణ్, జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, రుషికేష్, తిరుమలశెట్టి సుధీర్, ఆయా వార్డుల ఇన్‌చార్జులు, ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబ్బులు అడిగితే కేసులు పెట్టండి.. నేను చూసుకుంటా

### ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**కోవూరు, ఆగష్టు 1 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ఏ ప్రాంతంలోనైనా రేషన్ షాపులకు గానూ , ఉద్యోగ విషయాల్లో గానీ ఎవరు కూడా తమ పేరు కానీ, ఎంపీ పేరు కానీ, నాయకుల పేర్లు చెబితే డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, అవసరమైతే డబ్బులు అడిగిన వారిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం కోవూరు గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల తాను అసెంబ్లీ సమావేశంలో ఉన్న సమయంలో రేషన్ షాపుకు సంబంధించి ఒక వీడియో బయటకు వచ్చిందన్నారు. ఇటువంటి విషయాల్లో రాజీపడే పరిస్థితి లేదని, అక్రమార్కులకు ప్రోత్సహించే పరిస్థితే లేదన్నారు. ఎవరైనా లంచాలు అని వస్తే అటువంటి విషయంలో సహించేదే లేదన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అవినీతి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే ధ్యేయంతో తాను ముందుకు సాగుతున్నానన్నారు. ఏ ప్రాంతంలోనైనా ఇటువంటి విషయాల్లో ఒత్తిడిలు వస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే తాను కోవూరు నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దాలని చర్యలు తీసుకుంటున్నానన్నారు. నియోజకవర్గంలోని 82 పంచాయతీల్లో ప్రతి పంచాయతీలోని నాయకులతో ప్రత్యేకంగా చర్చిస్తున్నానన్నారు. ప్రతి పంచాయతీలోని పనులను వారే దగ్గరుండి బాగు చేయించుకోవాలనే తపన ఉండాలన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆ గ్రామాల్లో వచ్చే అభివృద్ధి పనులను నాయకులు దగ్గరుండి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ చేసుకోవాలని ఇదివరకే సూచించడం జరిగిందన్నారు. ఎక్కడైనా ఇసుక గానీ, గ్రావెల్ కానీ, మట్టి కానీ అక్రమంగా తరలిస్తే అటువంటి విషయాల్లో ఉపేక్షించేది లేదన్నారు. తాను రాజకీయాల్లోకి ప్రజలకు సేవ చేసేందుకే వచ్చానే తప్ప గత పాలకుల్లాగా దోపిడీ చేసేందుకు రాలేదన్నారు. కోవూరు ప్రజలు తనను ఇంత భారీ మెజార్టీతో గెలిపించారని, వారి రుణం తీర్చుకునే అవకాశం తనకు లభించిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన నాయకులు సమన్వయం చేసుకుని అభివృద్ధే అజెండాగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో రాజీ లేదని, కోవూరు క్లీన్ నా లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో రామాంజనేయులు, ఇన్‌చార్జి తహసీల్దార్ ఇలియాజ్, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, లేగుంటపాడు, కోవూరు, వేగూరు గ్రామ సర్పంచ్‌లు రాజగోపాల్‌రెడ్డి, యాకసిరి విజయ, అమరావతి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, సీనియర్ టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

## అమ్మపాలు అమృతం



**వింజమూరు, ఆగస్ట్1, ప్రభాతవార్త :** బిడ్డ పుట్టిన అరగంట లోపే తల్లిపాలు అమృతంలా పనిచేస్తాయని వింజమూరు ఐసిడిఎస్ సిడిపిఒ పద్మజాకుమారి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాల యంలో తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గురువారం నుండి ప్రారంభమైన వారోత్స వాలు 7వ తేదీ వరకు జరుగుతాయని , ప్రాజెక్ట్ పరిధిలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాలను నిర్వహిం చాలన్నారు. బిడ్డకు తల్లిపాలను తాగించడం వలన అనేక ప్రయోజనాలుంటాయన్నారు. వ్యాధినిరోధక శక్తి పెరగడంతోపాటు మెదడు ఎదుగుదల, పిల్లలు చురుగ్గా ఉంటారన్నారు. బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. సాధారణ ప్రసవమయితే పుట్టిన బిడ్డలకు అరగంటలోపు, సిజేరియన్ అయితే 4గంటల లోపు తల్లిపాలు పట్టించాలన్నారు. ఈ విషయాన్ని అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు సుజాత, షేక్.షకీల, విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలి



**వింజమూరు, ఆగస్ట్1, ప్రభాతవార్త :** మండలంలోని శంఖవరం పరిధిలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి పేర్కొన్నారు. గురువారం శంఖవరంలో ని సచివాలయంలో పంచాయతీ సాధారణ సమావేశం నిర్వహిం చారు. ఈసమావేశంలో గ్రామాభివృద్ధికి చేపట్టాల్సి న పనులను సమావేశంలో చర్చించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా దోమల నివారణకు స్ప్రే చేయించడం , బ్లీచింగ్ చల్లించడం, డ్రైనేజీలను శుభ్రం చేయించాలన్నారు. వీధిలైట్లు, గ్రామానికి దూరంగా పేడదిబ్బలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి సురేష్, ఉపసర్పంచ్ తాటిబోయిన మాల్యాద్రి, వార్డు మెంబర్లు జయన్న, ఉప్పు వెంకటరమణమ్మ, వెంకటలక్ష్మమ్మ, ఒరుసు యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మతల్లికి బండ్లు



**వింజమూరు, ఆగస్ట్1, ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలోని అంకాలమ్మతల్లితోపులో వెలసియున్న శ్రీఅంకాలమ్మతల్లి పొంగళ్ళను పురస్కరించుకొని భక్తులు బండ్లు కట్టి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వింజమూరులోని స్థానిక పాతూరుకు చెందిన సూరం వంశస్తులు అమ్మవారికి బండిని కట్టి రంగురంగుల చీరలతో అలంకరించి పాతూరు నుండి మేళతాళాలతో, బాణాసంచా మోతల మధ్య పొంగళ్ళను అమ్మవారి ఆలయానికి తీసుకెళ్ళారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో సూరం వెంకటేశ్వర్లురెడ్డి, మిడదాల రాజారాంరెడ్డి, సూరం వినోద్రెడ్డి, సూరం హజరత్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఫర్నిచర్ బహూకరణ



**వింజమూరు, ఆగస్ట్1, ప్రభాతవార్త :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల కు లెక్కల వెంకటరమణారెడ్డి ఫర్నిచర్ను బహూకరించారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధన్రెడ్డి పాఠశాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలనే ఉద్దేశంతో లెక్కల వెంకటరమణారెడ్డిని పాఠశాలకు ఫర్నిచర్కావాలని కోరగా సుమారు 6వేల రూపాయల విలువకలిగిన ఫర్నిచర్ అందించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మద్దులూరి రమణమ్మ మృతదేహాన్ని సందర్శించిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** కావలి పట్టణ 35వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దులూరి కొండయ్య తల్లి రమణమ్మ మృతి చెందిందన్న విషయం తెలుసుకుని గురువారం వైకుంఠపురంలోని ఆమె నివాసానికి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వెళ్లారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వుంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కావ్య వెంట టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ కిషోర్బాబు, జ్యోతిబాబురావు, కాపు నేత దేవరకొండ శ్రీనివాసులు, ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివంగత ప్రముఖ హైకోర్టు న్యాయవాది మువ్వల వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** కావలికి చెందిన దివంగత ప్రముఖ హైకోర్టు న్యాయవాది మువ్వల వెంకట నారాయణ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కావలి సమీపాన జమ్మలపాలెంలో వసుధ గార్డెన్స్లో మువ్వల సమాధి వద్ద ఎమ్మెల్యే కావ్య పూలమాల వుంచి నివాళులర్పించారు. మువ్వల సతీమణి హైకోర్టు న్యాయవాది మువ్వల సత్యవతి, కుమారుడు మువ్వల రవీంద్ర, హైకోర్టు న్యాయవాదులతో ఎమ్మెల్యే మాట్లాడారు. టిడిపి సీనియర్ నేతగా, ప్రముఖ న్యాయవాదిగా అందరి మన్ననలు పొందారని, మంచికి, మానవత్వానికి మారుపేరుగా దివంగత నేత మువ్వల వెంకట నారాయణ నిలిచారని ఎమ్మెల్యే కావ్య కొనియాడారు. ఎమ్మెల్యే వెంట కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు గుంటుపల్లి రాజ్కుమార్చౌదరి, టిడిపి నేతలు, న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, శ్రీధర్రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు.

## వంద అడుగుల జాతీయ జెండాతో కావలికి ప్రత్యేక గుర్తింపు

## కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**కావలి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** వంద అడుగుల జాతీయ జెండాతో, మహనీయుల చిత్రపటాలతో కావలికి ప్రత్యేక గుర్తింపు సంతరించుకోబోతుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) తెలిపారు. కావలి పట్టణంలోని ఎయం బేకరీ సెంటర్లో అన్న క్యాంటిన్కు ఎదురుగా నిర్మాణం చేపడుతున్న వంద అడుగుల జాతీయ పతాకానికి సంబంధించిన పనులను గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెంపొందించేలా ఈ సెంటర్ను ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందన్నారు. కావలి పట్టణానికి ఒక ఐకానిక్ వుండేలా స్వీయ నిధులతో స్వీయ పర్యవేక్షణలో ఎమ్మెల్యే ఈ కార్యక్రమం చేపట్టారు. రూపొందించిన డిజైన్ ప్రకారం త్వరితగతిన పనులు పూర్తి చేసి ఆగస్టు 15న ప్రారంభానికి నోచుకునేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే వెంట కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు గుంటుపల్లి రాజ్కుమార్చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## వెలుపోడు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



**దగదర్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వెలుపోడు గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల మాట్లాడారు. ఈ నెల 1వ తేది నుండి 7వ తేది వరకు తల్లిపాల వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి తల్లి బిడ్డకు పుట్టిన గంట లోపు చనుపాలు పట్టించాలన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని చెప్పారు. తల్లి పాలు బిడ్డకు మొదటి టీకా అని దీనివల్ల తల్లికి, బిడ్డకు మధ్య మంచి బంధం ఏర్పడుతుందన్నారు. బిడ్డకు మంచి పోషకాలు, వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందన్నారు. తల్లికి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ రాకుండా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు విజయమ్మ, రవీంద్ర, గోపి, అమ్మణి, వెంకట రమణమ్మ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## 59మందికి షోకాజ్ నోటీసులు

**వరికుంటపాడు, ఆగస్ట్1, ప్రభాతవార్త:** ఎన్టిఆర్ బరోస పించన్ల పంపిణీలో ప్రభుత్వ ఆదేశాలు పాటించని 59మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీ సులు అందజేసినట్లు ఎంపిడిఒ వెంకటకృష్ణకుమారి తెలిపారు. ఉదయం ఆరు గంటలకల్లా పెన్షన్ల పంపిణి ప్రారంభించాల్సి వుండగ 7గంటలు దాటిన లాగిన్ కాని వారికి ఈషోకాజ్ నోటీసులు అందజేశారు. ప్రతి సచివాలయం పరిధిలో సిబ్బంది పెన్ష న్ల పంపిణీని ఆలస్యంగ ప్రారంభించ డం పట్ల జిల్లా ఆధికారులు చర్యలు తీసుకోమన్నట్లు సమాచారం. ఏది ఏమైన పెన్షన్ల పంపిణి ఆలస్యంగ ప్రారంభమైనప్పటికి మద్యాహ్నంలోపుసంబందిత టార్గెట్లను ఉద్యోగులు చేరువైనట్లు సమాచారం. షోకాజ్ నోటీసులు అందించడం పట్ల ఉద్యోగులు తాము పనిచేసిన ఉన్నతాదికారులు బహుమతులందజేయడం గొప్ప విషయమని గుసగుస లాడుకుంటున్నారు.

## పాఠశాల విద్యాకమిటి ఎన్నికలకు నోటిఫికేషన్



**వరికుంటపాడు, ఆగస్ట్1, ప్రభాతవార్త:** పాఠశాలల అభివృద్ధిలో తల్లి ,దండ్రులను బాగస్వాములను చేయడానికి ప్రభుత్వం ఎస్ఎమ్సి కమిటి ఎన్నికకు గురువారం నోటిపికేషన్ను జారీ చేసింది. మండలంలో 58వివిద రాకాల పాఠశాలలుండగ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నోటిఫికేషన్కు సంబందించి జాబితాను విడుదల చేశారు. వరికుంటపాడు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం వీరబద్రయ్య ఎస్ఎమ్సి ఎన్నికల షెడ్యూలు విడుదలచేసి జాబితాను ప్రచురించారు. ఈనెల 5వతేది ఉదయం 9గంటలనుంచి మద్యాహ్నం ఒంటి గంటవరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారని, సాయంత్రం తుది ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించి ఫైనల్ జాబితా విడుదల చేస్తామన్నారు. అలాగే 8వతేది ఉదయం 7గంటలనుంచి ఒంటి గంటవరకు ఎన్నికలు నిర్వహించి 3నుంచి 4గంటల సమయంలో ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి తొలి సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసులు, పోలుబోయిన ఉప్పుకొండయ్య యాదవ్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సర్వేయర్



**వరికుంటపాడు, ఆగస్ట్1, ప్రభాతవార్త:** డయాలసిస్ చికిత్స పొందుతు నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుర్రం సుబ్బారావు అనే పెన్షన్ లబ్దిదారుడుకు సర్వేయర్ కాలే కొండయ్య నెల్లూరుకు వెళ్ళి పెన్షన్ను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. లబ్దిదారుడు నెల్లూరు కిమ్స్ హాస్పిటల్నందు చికిత్స పొందుతుండగ తెలుసుకున్న సర్వేయర్ సొంత ఖర్చులతో నెల్లూరుకువెళ్ళి నగదు అందజేశాడు. ఈపరిణామం తెలుసుకున్న గ్రామస్తులతోపాటు పేషంట్ కుటింబీకులు కూడా హర్షంవ్యక్తంచేశారు.

## నెల్లూరు ఆసుపత్రికి వెల్లి ఫించన్ ఇచ్చిన సచివాలయం ఉద్యోగి రమ్య



**గోనుపల్లి(రాపూరు), ఆగష్టు01ప్రభాతవార్త :** ఆరోగ్యం బాగాలేక నెల్లూరు నారాయణా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోనుపల్లి గ్రామానికి చెందినచల్లా వెంకటేశ్ అనే వికలాంగునికి గోనుపల్లి సచివాలయం ఉద్యోగి రమ్య గురువారం నెల్లూరుకు వెల్లి ఆసుపత్రిలోఆయనకు ఫించన్ ఆందజేశారు. ఫించన్ అందుకున్న వెంకటేశ్కు చూపులేక పోవడంతో ఆయనకు వికలాంగ ఫించన్ వస్తుంది. ఈ క్రమంలో ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన తల్లి ఆయనను నెల్లూరులోని నారాయణా ఆసుపత్రికి తీసుకువెల్లి చికిత్స చెయిస్తుంది. దీంతో ఆయనకు రావాల్సి న ఫించన్ను సచివాలయం ఉద్యోగి రమ్య ఆసుపత్రికి వెల్లి ఆయనకు రూ. 6 వేల ఫించన్, ఆయన తల్లికి, వృద్ధాప్య ఫించన్ రూ.4 వేలుఆందజేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మానవతా దృక్పదంతో నెల్లూరు వెల్లి ఫించన్ ఆందజేసిన రమ్యకుఫించన్ దారులు ధన్యవాదాలుతెలిపారు. వాలంటీర్లు లేకున్న ఫించన్ దారులు ఇబ్బంది పడకుండా సచివాలయంఉద్యోగుల చేత ఇంటి వద్దే ఫించన్ ఆందేలా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి కోణిదల పవన్ కళ్యాణ్కు, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు ఈ సందర్భంగా వారుధన్యవాదాలు తెలిపారు.

## తల్లిపాల ద్వారా బిడ్డకు రోగనిరోధక శక్తి

**పంగిలి(రాపూరు), ఆగష్టు01ప్రభాతవార్త :** బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓసునంద తెలిపారు. తల్లిపాలవారోత్స వాలలో బాగంగా గురువారం ఆమె గోనుపల్లి సెక్టార్ పరిధిలోని పంగిలిగ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతను అంగన్వాడీ కేంద్రం పరిధిలో వున్న గర్భవతులకు, బాలింతలకు చెప్పారు. బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా వారు ఆరోగ్యంగా వుంటారన్నారు. తల్లి మంచి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారాబిడ్డకు సరిపోయినన్ని పాలు ఇవ్వవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జె.రాజ్యలక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్తలు ఆరుణ, ధనమ్మ, రాజేశ్వరి, అంకమ్మ, అశా వర్కర్ కోటేశ్వరమ్మ తదితరులున్నారు.

## వర్ల రామయ్యకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మోషే



**కందుకూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పుట్టిన రోజు సందర్భంగా విజయవాడ నగరంలోని విద్యాధరపురంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించిన అనంతరం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. రామయ్యకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీజేపీ ఎస్సీ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు పెరికే లక్ష్మణ్, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోచిపాతల ప్రసాద్, ఎస్సీ సెల్ కార్యదర్శులు దువ్వూరి రమేష్ చంద్ర, గౌడపేరు ప్రసాదరావు, కసుకుర్తి నవరత్నం, గౌడపేరు అనిల్, ఉలవపాడు మండలం తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి గద్దం నవీన్, ఆలూరి ఆనందరావు, కట్టా శ్రీనివాసులు, ఐనంపూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జెండాదిబ్బలో కోలహాలంగా పెన్షన్లు పంపిణి



**సంగం ఆగష్టు 1 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో తెలుగుదేశం నాయకులు కోలహంగా పెన్షన్లు పంఫిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పింది చేసే విజన్కలిగిన నాయకుడని వారు ప్రశింసించారు. అలాగే దేవాదాయ, ధర్మాధాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆదేశానుసారం గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి పెన్షన్లు పంపీణి చేయడం జరిగిందని నాయకులు తెలిపారు. పెన్షనర్ల ముఖంలో అనందరం వెల్లివిరుస్తుందని వారు పేర్కున్నా రు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కంచర్ల నారాయణనాయుడు, పర్వతాల వెంకటరత్నం ,కోసూరు ఈశ్వరయ్య, నెల్లూరు పెంచలయ్య గువ్వాడి వేణుబాబు, పఠాన్ ఖాసిం, ఖుద్దూస్, పయాజ్, చంద్రశేఖర్, సనావుల్లా, మాదవ్, పెంచల నరసింహారావు, నాగూరు, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపులు వద్దు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రూరల్ నియోజకవర్గంలో ప్రత్యర్ధ పార్టీ నాయకులపై ఎలాంటి కక్ష సాధింపు చర్యలు ఉండకూడదని తెలుగుదేశం సిరినలకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్లో అభివృద్ధి పరుగులు తీసేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్ పదారిపల్లి హరిజనవాడలో సుమారు 30 లక్షల రూపాయిల నిధులతో సీసీ రోడ్లు డ్రైన్లు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 డివిజన్లో నాకు అతి పెద్ద వారి మెజారిటీ ఇచ్చిన డివిజన్ ప్రజలకు ఆయన ఎప్పుడు రుణపడి ఉంటానని తెలిపారు. ఈ డివిజన్లో వైసిపి నాయకులు 2000 మెజారిటీ వస్తుందని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికేరని కానీ ఒక్క పోలింగ్ బూత్లో కూడా వైఎస్ఆర్సిపి మెజారిటీ రాలేదని చెప్పారు. ప్రజలు నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఏనాడు ఒమ్ము చేయనని ఆయన అన్నారు. నా కోసం కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలు గౌరవం పెరిగే విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జాతరను తలపించేలా ముందుకు సాగుతాయని ఆయన తెలిపారు. నెల్లూరు రూరల్లో రాజకీయ కక్ష సాధింపు చర్యలు ఏ ఒక్క నాయకుడు పాల్పడిన సహించనని పార్టీ కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, జెమిని రమణయ్య, కస్టర్ ఇంచార్జి కనపర్తి గంగాధర్ , పార్టీ నాయకులు మేకల మధు, శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి, సుబ్బారావు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## రాపూరులో యంఆర్పిఎస్ సంబరాలు



**రాపూరు, ఆగష్టు01ప్రభాతవార్త :** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడంతో రాపూరులోయంఆర్పిఎస్ నాయకులు గురువారం సాయంత్రం సంబరాలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో టపాసులుపేల్చి, కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక న్యాయమైనఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పును ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. 30 సంవత్స రాలుగా ఎంతోక్రమశిక్షణతో అలుపెరగని సుదీర్ఘ న్యాయ పోరాటాన్ని మందా కృష్ణ మాదిగ ఆద్వర్యంలో అనేక రకాల అవమానాలుభాదలు అనుభవిస్తూ పోరాటం చేయడం జరిగిందన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ల సహకారం ఈ తీర్పులో వుందని, వారికి యంఆర్పిఎస్ తరపునధన్యవాదాలు తెలియ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట ఎస్సీసెల్ నాయకుడు పచ్చిగళ్ల రత్నయ్య, యంఆర్పిఎస్ నాయకులు చింతగుంట అంకయ్య, చింతగుంట రాజా, భాధ్షా, యంఆర్పిఎస్ రాపూరు నూతనకమిటీ సభ్యులు యంఇఎఫ్ నాయకులు కార్తీక్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుపై హర్షంఎస్సీ వర్గీకరణను రాష్టాలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల యంఇఎఫ్ నాయకుడు బోజ్జా మల్లేశ్వర రావుహర్షం వ్యక్తం చేశారు.

## బిడ్డకు తల్లి పాలు అమృతం లాంటివి



**కంభాలపల్లి(రాపూరు), ఆగష్టు01ప్రభాతవార్త :** బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని రాపూరు ఐసిడిఎస్ సిడిపిఓ సునంధ తెలిపారు. తల్లిపాలవారోత్స వాలలో బాగంగా గురువారం వేపినాపి సెక్టార్ పరిధిలోని కంభాలపల్లి, ఆధూరుపల్లి అంగన్వాడీ కేంద్రాలలో సూపర్వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్స వాలలో ఆమె పాల్గోని తల్లులకు బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి తల్లి బిడ్డకు తప్పక పాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తేజ, సుజాత, చందన, సరస్వతి, పలువురు గర్భవతులు, బాలింతలు వున్నారు.

## సరసమైన ధరలో నాణ్యమైన సరుకులు



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రైతు బజార్ల ద్వారా నాణ్యమైన బియ్యం, కందిపప్పులను బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకు వినియోగదారులకు అందిస్తున్నట్లు ఇంచార్జి జాయింట్ కలెక్టర్ ఎం. సూర్య తేజ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో మరింత మెరుగైన ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సంబంధిత వాటాదారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో సంబంధిత అధికారులు, రైస్, దాల్ మిల్లర్ అసోసియేషన్, రేషన్ డీలర్ అసోసియేషన్, అధీకృత స్టాకిస్టల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల సౌకర్యార్థం బహిరంగ మార్కెట్లో కేజీ 181 రూపాయిలు ఉన్నటువంటి కందిపప్పును రైతు బజార్లు భారీ సంస్థాగత రిటైల్ దుకాణాల్లో 150 రూపాయిలకు, అదే విధంగా కేజీ 56 రూపాయిలు ఉన్నటువంటి స్టీమ్ బియ్యంను 48 రూపాయిలకు, 52 రూపాయిలు ఉన్నటువంటి పచ్చి బబియ్యంను 47 రూపాయిలకు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సరసమైన ధరలో నాణ్యమైన సరుకులను ప్రజలందరూ వినియోగించుకోవాల్సి ందిగా ఆయన కోరారు. అదే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అంగన్వాడీలు, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్కు అందిస్తున్న నిత్యవసరాల పై మరింత మెరుగ్గా అందించుటకు సూచనలు స్వీకరించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా సకాలంలో సరుకులు పంపిణీ చేయడమే లక్ష్యంగా అందరూ సమిష్టి బాధ్యత తీసుకోవాలన్నారు. అదే విధంగా ధరల స్థిరీకరణకు చేపట్టవల్సి న చర్యలు, సాధారణ వరి వంగడాలను కాకుండా మేలైన రకాల వరి సాగుకు రైతులను ప్రోత్స హించవల్సి ందిగా వెలుబుచ్చిన అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఆర్డీవోలు మలోల, శీనా నాయక్, మధులత, డిఎస్ఒ వెంకట రమణ, సివిల్ సప్లయిస్ డిఎం నరసింహం, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపీణి చేసిన కమీషనర్ రమణబాబు



**బుచ్చి ఆగష్టు 1 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలో గురువారం వేకోజామునుండి కమీషనర్ రమణబాబు సిబ్బందితో కలిసి పెన్షన్లు పంపీని కార్యక్రమంలో పాల్గోన్నారు. స్వయంగా ఆయన ఇండ్లకు వెళ్లి పెన్షనర్లను ఆప్యాయతగా పలకరించి పెన్షన్లు పంపిణీ చేశారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాను సారం పెన్షన్ల కార్యక్రమం ఎంతో పారదర్శకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట మున్సి ఫల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## ఆత్మకూరు లో మంత్రి పర్యటన నేడే

**ఆత్మకూరు, ఆగస్ట్1, ప్రభాతవార్త :** ఆత్మకూరులో శుక్రవారం దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటన చేస్తారని , పలు అభివృద్ధి పనులపురోగతిపై సమీక్ష నిర్వహిస్తారని జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖాధికారి తెలిపారు. శుక్రవారం ఉదయం 10గంటలకు ఆత్మకూరు మున్సి పల్ కార్యాలయంలో మున్సి పల్ , ఇంజనీరింగ్ అధికారులతో మంచినీటి సరఫరాపై సమీక్ష నిర్వహిస్తారని, అనంతరం తాగునీటి సమస్య ఉన్న నివాసిత ప్రాంతాతల్లో మంత్రి పర్యటిస్తారన్నారు. మధ్యాహ్నం 12గంటలకు ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయ నూతన భవనం, ఆర్అండ్బి అతిథిగృహం పనుల పురోగతి , నూతన బిసి బాలికల వసతిగృహం ఏర్పాటుపై ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తారన్నారు.

## కాకర్ల చేతులమీదుగా పించన్ల పంపిణీ కార్యక్రమం.



**కలిగిరి, ఆగష్టు01, ప్రభాతవార్త;** ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ చేతులమీదుగా కలిగిరి మండలంలో పించన్ల కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం అదికారులు సచివాలయ శిబ్బంది పించన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టగా ఈకార్యక్రమానికి యంఎల్ఏ కాకర్ల కలిగిరి మండలంలోని నాగసముద్రం పంచాయితీలో పించన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంబించారు. అనంతరం నాయకులు అదికారులు ఇంచన్ల పంపిణీ కొనసాగించారు. ఈసందర్భంగా యంఎల్ఏ మాట్లాడుతూఎన్నికల సమయంలో చంద్రబా బునాయుడు రు. 4000లు పించన్ ఇస్తానని ఇచ్చిన మాట ప్రకారంనెలకు రు. 4వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పించన్ల పంపిణీ ఒక సామాజ బాద్యతగా చేపట్టడం జరిగిందన్నారు. పించన్ల పంపిణీ కార్యక్రమం పేద మద్యతరగతి జీవితాల్లో ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. చాలామంది వయస్సు మళ్లిన, నిరుపేదలు ఈ పింఛ్లకోసం ఎదురు చూస్తుంటారు. ఇలాంటి మంచికార్యక్రమంలో పాల్గొనడంతో ఎంతైనా ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. మొదటిరోజే పించన్ల కార్యక్రమాలను పూర్తిచేయాలని ప్రతిఒక్కరికీ పించన్లు అందేవిధంగా చూడాలని అదికారులను ఆదేశించారు. అదేవిదంగా టిడిపి సైన్యం ఈకార్యక్రమంలో బాగంపంచుకోవాలన్నారు. కలిగిరి మండలంలో 96శాతం పించన్ల పంపిణీ;..కలిగిరి మండలంలోని సామాజిక పించన్ల పంపిణీ కార్యక్రమంల గురువారం మొదటిరోజు 96.19శాతం పించన్ల పంపిణీ కార్యక్రమం పూర్తిచేసినట్లు కలిగిరి మండల యంపిడిఓ రంగసుబ్బరాయుడు తెలిపారు. కలిగిరి మండలంలో 6536పించన్ల పంపిణీ చేయాల్సి ఉండగా గురువారం ఒక్కరోజే6287పించన్ల పంపిణీ పూర్తి చేసినట్లు యంపిడిఓ తెలిపారు.

## పెన్షన్ లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు.



**మర్రిపాడు, ఆగస్ట్1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సన్నువారిపల్లి, ఇర్లపాడు, చిలకపాడు, శెట్టిసముద్రం, నాగరాజుపాడు, నెర్ధనంపాడు, భీమవరం, పొంగూరు కండ్రిక తదితర గ్రామాల్లో గురువారం ఎన్టిఆర్ భరోసా పెన్షన్ను పంపిణీ చేశారు. మండల అభివృద్ధి అధికారి మనోహర్రాజు , టిడిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్నాయుడు, పెన్షన్ నగదు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి పెన్షన్ సభ్యుడికి 4వేలు, వికలాంగులకు 6వేల రూపాయలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు శాఖమూరి నారాయణ, క్లస్టర్ ఇన్చార్జ్ క్రిష్ణంపాటి మధుసూధన్రెడ్డి, మర్రిపాడు టిడిపి గ్రామ అధ్యక్షుడు శాఖాపురం సురేష్, టిడిపి నేతలు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే



**బిట్రగుంట, ఆగస్టు 1 ప్రభాతవార్త** ఎన్నికల హామీలో ఇచ్చిన మాటని నిలబెట్టుకున్న ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడుకే దక్కుతుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథ రావుపేట పంచాయతీలోని రామస్వామి పాళెం, ఇబ్రహీంపేట, ఉమా మహేశ్వరపురం గ్రామాలలో గురువారం ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రతా పింఛన్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పెన్షన్ పెంపుదలను ఐదు సంవత్సరాలకు వెయ్యి రూపాయలు పెంచగా తమ ప్రభుత్వం ఒకే దఫా వెయ్యి రూపాయలు పెంచిన పెన్షన్‌ను లబ్దిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందించారన్నారు. ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగలేకపోయినా దశల వారీగా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తారన్నారు. ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తుంటే లబ్దిదారులు చేతులు జోడించి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు చెప్పడం సంతృప్తి నిచ్చిందన్నారు. ఇకపై ప్రతి నెల 1వ తేదినే నూటికి నూరు శాతం పెన్షన్లు అందేవిధంగా ప్రభుత్వం పక్కాగా ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, బిజెపి మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు,పలువురు అధికారులు,అనధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తాటిపర్తిలో పెన్షన్ల పంపిణీ



పొదలకూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త పొదలకూరు మండలం తాటిపర్తి పంచాయితీలో గురువారం ఉదయం నుంచి పెన్షన్ల పంపిణీ ప్రారంభించారు. పంచాయితీ పరిధిలోని వరదాపురంలో టిడిపి సీనియర్ నాయకులు మస్తానయ్య లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో 800కు పైగా పెన్షన్‌దారులు ఉన్నారని గిరిజన కాలనీలో పెరాల్సిస్ రోగులకు కళ్ళు లేని వారికి, వికలాంగులకు ముందుగా పెన్షన్లు వారి ఇంటికి వెళ్లి అందిస్తున్నామని అన్నారు. సుమారు 95 శాతం పెన్షన్లు గురువారం అందజేయడం జరుగుతుందని మిగిలినవారికి శుక్రవారం ఉదయం 6 గంటలకే అందజేయనున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వికలాంగులకు ఆరు వేలు, వృద్ధులకు 4 వేలు అందిస్తున్నామన్నారు. టిడిపి నాయకులు హనుమారెడ్డి కృషి సుబ్బరామిరెడ్డి సుబ్బారెడ్డి సచివాలయ సిబ్బంది, వీఆర్‌ఓలు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న బాలికల వసతి గృహాన్ని తొలగించండి



బిట్రగుంట, ఆగస్టు 1 ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయ తీలోని రామస్వామిపాళెంలో శిథిలావస్థకు చేరుకున్న బాలికల వసతి గృహాన్ని తొలగించాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి ఆలిండియా హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. విశ్వనాధరావుపేట పంచాయతీ పర్యటనకు గురువారం ఎమ్మెల్యే విచ్చేసిన సందర్భంగా ఆయనకు ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాలలో విషసర్పాలు సంచరిస్తుండటంతో చుట్టు పక్కల గృహాల వారు పక్కనే వున్న బాలుర వసతి గృహంలోని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అంతేకాకుండా అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందన్నారు. ఈ విషయమై గతంలో ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు నివేదించినా పరిష్కారం జరగలేదన్నారు. ఈ భవనాలు తొలగించి దీని స్థానంలో అంగన్వాడీ కేంద్ర భవనాలు నిర్మించాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఆలిండియా హ్యూమన్ రైట్స్ డిస్ట్రిక్ట్ చీఫ్ దాసరి సునీల్, జనరల్ సెక్రటరీ బత్తుల రవిచంద్ర తదితరులు వున్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



**బిట్రగుంట, ఆగస్టు 1 ప్రభాతవార్త** బోగోలు మండలం ఎస్సీపాళెంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి సౌజన్య మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత, ప్రాముఖ్యతను తల్లు లకు వివరించారు. తల్లిపాలు పిల్లలకువ్యాధి నిరోధక శక్తిని అందిస్తుందన్నారు సెక్టార్ సూపర్‌వైజర్ సుభా షిణి, ఏఎన్‌యంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఉద్యోగులచే అన్నదానం



**బిట్రగుంట, ఆగస్టు 1 ప్రభాతవార్త** బోగోలు రాజ వీధిలోని స్వర్గీయ అమర బచ్చు ఛారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం స్టేట్ బ్యాంక్ బిట్రగుంట శాఖ ఉద్యోగులు సా యినాధునికి ప్రత్యేక పూజలతో పాటు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవకులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ పరిశీలించిన డీఆర్‌డీఏ పీడీ



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త** : కోవూరు మండలం పడుగు పాడు పంచాయతీ చంద్రమౌ ళినగర్, పడుగుపాడు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పిం ఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఉదయం డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఎలా జరుగుతుంది అనే విషయాలను పరిశీలించారు. పంపిణీ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఆయన పలువురు వృద్ధులతో స్వయంగా పింఛన్ల పంపిణీ విషయమై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ రాము, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**బుచ్చి ఆగష్టు 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం మండలం మునులపూడి గ్రామం లోని రెడ్డిపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సూపర్‌వైజర్ శకుంతల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శకుంతల మాట్లాడుతు పుట్టిన ప్రతి బిడ్డ మొదటి ఆహారం అమ్మపాలు,మొదటి టీకా ముర్రుపాలు అని ఆమె తెలిపారు. ముర్రుపాలు బిడ్డ పుట్టిన గంటలోపు పట్టించాలని అన్నారు. తల్లిపాలు బిడ్డకు గ్యాపు లేకుండా (పుట్టిన ఆరు నెలలు) వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని అన్నారు. 7నెలల నుండి 2 సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగిస్తునే అదనపు ఆహారం ఇవ్వాలని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లిబిడ్డకు ప్రేమా నురాగాలు పెరుగుతాయని చెప్పారు. తల్లిపాలు ఇచ్చినందు వల్ల ఆమెకు రొమ్ము క్యాన్సర్ వంటివి రాకుం డా ఉంటాయని అన్నారు. తల్లిపాలు అమృతం వంటివి అని చెప్పారు. బిడ్డకి పాలు ఇచ్చే సమయంలో ప్రతి తల్లి శుభ్రత పాటించాలని చెప్పారు.స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గిరిజ, ఎం.ఎస్.కె సౌందర్య, అంగన్‌వాడీ వర్కర్స్ వెంకటరమణమ్మ, సునీత,పార్వతీ, నారాయణమ్మ, పాల్గోనడం జరిగింది.

## ఎన్టీఆర్ పెన్షన్ల కార్యక్రమ జయప్రదం



**కొడవలూరు ఆగష్టు 1 ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాలలో గురువారం గ్రామ స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేనా నాయకులు ,కర్యకర్తలు సచివాలయం సిబ్బందితో కలసి ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా మిక్కిలింపేట గ్రామ సర్పంచ్ టీడీపీ సీనియర్ నాయకుడు కోడూరు చంద్రశేఖర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కోడూరు సుధాకర్‌రెడ్డి సచివాలయం సిబ్బం దితో కలసి ఆ గ్రామంలోని 90 మంది పెన్షన్లను లబ్దదారులకు పెన్షన్లు అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది సౌజన్య, ఉపసర్పంచ్ మహేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త** : దీర్ఘకాలిక వ్యాధులతో , మంచంలో ఉన్న రోగులు మందుల వాడకం విషయంలో నిర్లక్ష్యం చూపకుండా క్రమం తప్పకుండా వాటిని వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పడుగుపాడు, తదితర ప్రాంతాల్లో ఎఫ్‌ఏపీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల వాడకం విషయంలో నిర్లక్ష్యం చూపితే ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందన్నారు. అదేవిధంగా ఈ సచివాలయ పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ముర్రు పాలల్లో బలవర్ధకమైన పౌష్టికాహారం



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త** : బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించడం వలన అందులో ఉన్న బలవర్ధకమైన పోషకాహారాల వలన బిడ్డల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరు మండలంలోని ఇనమడుగు సెక్టార్ పరిధిలోని అట్ల కాలనీలోని అంగ న్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్స వాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు తల్లిపాలపై వారిలో అవగాహన పెంచేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమంది తల్లుల్లో బిడ్డకు పాలివ్వడం వలన తమ అందం తగ్గిపోతుందనే అపోహ ఉందని, అది సరికాదన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేసే పలుపౌష్టికాహారాలు , తక్కువ ఖర్చుతో లభించే పౌష్టికాహారాలపై వారిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్, సూపర్‌వైజర్ ఇలియాజ్, పీహెచ్‌ఎన్ కృష్ణమ్మ, హోమియోపతి డాక్టర్ సరళ, అంగన్‌వాడీ , ఆశా కార్యకర్తలు , ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ముర్రుపాలలో బలవర్థకమైన పోషకాలు ఉన్నాయి



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త** : బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే ముర్రుపాలు ఇవ్వడం ద్వారా చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి తెలిపారు. కోవూరు మండలం గంగ వరం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్స వాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు అ మ్మపాలలో ఉన్న విశిష్టతను వివరించారు. ఆమె మాట్లాడుతూ బిడ్డకు పాలిస్తే తమ అంతం తగ్గిపోతుందని, బలహీన పడిపోతారనే అపోహ తల్లుల్లో ఉందని ఇదిసరికాదన్నారు. ము ఖ్యంగా చిన్నారులకు బలవర్థకమైన పౌష్టికాహారం తల్లిపాలే అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు , ఆయాలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల్ని జాగ్రత్తగా చూడాలి !



**కావలి, ఆగస్టు 1 ప్రభాతవార్త** అంగ న్వాడీ కేంద్రాల్లోని పిల్లల్ని ఎంతో జాగ్ర త్తగా చూడాలని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశించారు. కావలి పట్టణ 19వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఆ లస్యంగా రావడంపై వివరాలు సేకరించారు. 40 మంది పిల్లలకు నలుగురు మాత్రమే వుండటం, సిబ్బంది లేకపోవ డం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తిని వ్యక్తం చేశారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, సమయానికి ఆహారం అందించాలని ఆయన సిబ్బందిని ఆదేశిం చారు. ఎమ్మెల్యే వెంట టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, జనసేనపార్టీ పట్టణఅధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, టిడిపి, బిజెపి, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సుప్రీం కోర్టు ధర్మాసనం



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త** : సుప్రీం కోర్టు, ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై ఏపీ ఎమ్మార్పీఎస్ దాఖలు చేసిన పిటీషన్ పై సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. విద్యా ఉద్యోగ రిజర్వేషన్ కోసం ఎస్సీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులు ధర్మాసనం నిష్కృతితో తీర్పు వెలువరించారు. దీనివల్ల ఎస్సి వెనుకబడిన కులాలకు లబ్ధి జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కొండా వెంకయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి పూల మాల వేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండా వెంకయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల పేద బడుగు బలహీన వర్గాల నుండి మాదిగ జాతి ఎంతో ముందుకు పోతుందని వాళ్ళ ఉద్యోగ అవకాశాలు చదువు విషయాల్లో అన్ని రంగాలలో ముందుకెళ్లడానికి ఎన్నో అవకాశాలను ఈ ప్రభుత్వం అవకాశాలు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఏసు పోగు బాబు, మల్లికార్జున తాడిపర్తి మని, గుంటి కృష్ణయ్య, శ్రీనివాసులు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై అల్లూరులో ఎమ్మార్పీఎస్ సంబరాలు



**అల్లూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఎంతో సంతోషంగా వుందని గురువారం అల్లూరు అరుంధతీయవాడలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దర్శిగుంట కోటయ్య ఆధ్వర్యంలో సం బరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాటం ఫలించిందని తెలిపారు. మందకృష్ణ మాదిగ మాదిగల కోసం ఎంతో పోరాటం చేశారని,సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడంతో మా జీవితాలలో వెలుగులు వచ్చాయన్నారు. అనంతరం యువత సంబరాలు చేసుకున్నారు.

## పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో



**ఉదయగిరి, ఆగష్టు 1,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి లోని పలు గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారులు మరియు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరుకు సమన్వయంతో పెన్షన్ల కార్యక్రమాన్ని ఉదయాన్నే ప్రారంభించినట్లు తెలగుదేశం పార్టీ నాయకులు తుమ్మల కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభత్వం మా దరిగా వాయిదాల పద్ధతిన కాకుండా ఒకేసారి అవ్వతాతలు,అక్క చెల్లెలు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదని పెంచిన పెన్షన్ నగదును వారి ఇంటి వద్దకే చేరే విధంగా నిర్ణయం తీసుకున్నారని అన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు పథకాలు అందించడంలో తెలుగుదేశం పార్టీ వెనకంజ వేయదని ఆయన అన్నారు.ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనల మేరకు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి వాలంటీర్లను సమన్వయం చేసుకుంటూ ఒక్క రోజులోనే పెన్షన్లు పూర్తిగా అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు వీఆర్వోలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 4న జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఎంపికలు

**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త** : నెల్లూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదిన ఆదివారం ఉదయం 8.30 గంటలకు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో సబ్ జూనియర్ బాల బాలికల జిల్లా జట్లు ఎంపిక జరుగుతుందని అసోసియేషన్ కార్యదర్శి ఐ. రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జిల్లా జట్ల ఎంపికలో ఎంపికైన జట్లు సెప్టెంబర్ 13వ తేది నుంచి 15వ తేది వరకు తూర్పు గోదావరి జిల్లాలోని అన్నవరంలో జరిగే 9వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్ అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ చాంఇపయన్ షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు.ఈ ఎంపికలో పాల్గొనే బాల బాలికలు పుట్టిన సర్టిఫికేట్, ఆధార్‌తో తప్పనిసరిగా రావాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి జిల్లా అసోసియేషన్‌లో ఉండే ఈసీ సభ్యులు, మండల అసోసియేషన్ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## కోవూరు క్లీన్ నా లక్ష్యం: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త** : క్లీన్ కోవూరు అనే నినాదంతో కోవూరులో మురుగు కాలువల పూడికతీత పనులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో తమ సొంత నిధులతో ప్రొక్లెయిన్‌కుపూజా కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజ కవర్గాన్ని అభివృద్ధి విషయంలో రోల్‌మోడల్‌గా మార్చాలన్నదే తమ ప్రధాన లక్ష్యమన్నారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణలో భాగంగా క్లీన్ కోవూరు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కోవూ రు నియోజకవర్గంలో మురుగు కాలువల్లో పూడికతీత పనులకై రూ. 30 లక్షల సొంత నిధులతో ప్రొక్లెయిన్ ఏర్పాటు చేసి నూతన అధ్యయనానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రొక్లెయిన్‌లు ఇసుక, గ్రావెల్, మట్టి కొల్లగొట్టడానికి వినియోగిస్తే తెలుగుదేశం పాలనలో ప్రజా ఉపయోగ కార్యక్రమమైన పూడికతీతకు ఉపయోగిస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చామే తప్ప గత పాలకుల్లాగా దోచుకోవడానికి రాలేదన్నారు. మురుగునీటి కాలువల్లో నీరు నిలిచిపోయి దుర్గంధంతో పాటు ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అనేక గ్రామాల్లో మురుగునీటి కాలువలు పూడిపోయి ఉండడాన్ని స్వయంగా పరిశీ లించడం జరిగిందన్నారు. అవసరమైతే ఇటువంటి కాలువల పూడికతీతలకు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా మరో రెండు ప్రొక్లెయిన్‌లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పూడికతో నిండిపోయిన మురుగునీటి పారుదలకు అవరోధంగా ఉన్న కాలువల్లో ఆ ప్రాంత నాయకులు చొరవ తీసుకుని సిల్ట్ తొలగించేలా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా కాలువ కట్టలపై నివాసాలు ఉండే వారు స్వచ్ఛందంగా ని వాసాలు తొలగించుకుంటే అటువంటి వారికి ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు చూపించాలని ఈ సంద ర్భంగా ఆమె సూచించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నాయకులు వీపీఆర్ ఫౌండేషన్‌కు అందించే ఉచిత ప్రొక్లెయిన్ సేవలను వినియోగించుకుని క్లీన్ కోవూరు లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, లేగుంటపాడు, కోవూరు, వేగూరు గ్రామ సర్పంచ్‌లు రాజగోపాల్‌రెడ్డి, యాకసిరి విజయ, అమరావతి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, సీనియర్ టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, బాల రవి, సుబ్బానాయుడు, శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, విమలమ్మ, రవీంద్రరెడ్డి, జనసేన నేతలు శ్రీనివాసులురెడ్డి, మున్వర్‌బాషా, అల్తాఫ్, బీజేపీ నాయకులు సుబ్బారావు, చక్రవర్తి, శ్రీనివాసులురెడ్డి, .పంచాయతీరాజ్ , ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు పరమేశ్వరలింగం, వెంకటేశ్వర్లు, జగదీష్, మాధవయ్యలతో పాటు బెజవాడ వంశీకృ ష్ణారెడ్డి, సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, ఎంపీడీవో రామాంజనేయులు, ఇన్‌చార్జి తహసీల్దార్ ఇలియాజ్, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, తదితరులు ఉన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదును జనసైన్యం వినియోగించుకోవాలి



**నెల్లూరు,ఆగస్టు1 ప్రభాతవార్త-విద్య** తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసైనికులు పూర్తిగా వినియోగించుకోవాలని జనసేన పార్టీ కోర్ కమిటి సభ్యులు నూనె మల్లిఖార్జున యాదవ్ పిలుపు నిచ్చారు. గురువారం నగరంలోని స్థానిక ఆమ నిగార్డెన్స్ వద్ద పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూనె మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిది వేములపాటి అజయ్ సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదును ఉప్పెన ప్రారంబించామన్నారు. ప్రారంబించిన తక్కువ సమయంలోనే మిలియన్స్ మైలురాయిని సొంతం చేసుకోవటం సంతోషంగాఉందన్నారు. మిగిలిన కార్యక్తలు నాయకులు కూడా ఈ క్రియాశీలక సభ్యత్వ నమోదుకు సహరించి వారి వారి కుటుంబాలకు ఇన్సు రెన్స ద్వారా బరోసా కల్పించుకోవాలని సూచించారు. తమ అధినేత, రాష్ట్రడిప్యూటీ సీఎం పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. ఇప్పటికే ఆయన పాలనను ప్రజలు గుర్తి ంచారని, భవిష్యత్ జనసేనదేనని ఆశాభావం వ్యక్తంచేశారు. సభ్యత్వ నమెదులో జిల్లాలను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు అన్నీ చర్యలు తీసుకో వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల ద్రోహి ఆదాల ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు,ఆగస్టు1 ప్రభాతవార్త-విద్య** ఈద్గా స్థలంలో తన సొంత వారికి మేలు చేకూర్చేందుకు మైనారిటీల మనోభావాలను దెబ్బతీసే విధ్ధంగా ప్రవర్తించి తమను ఇబ్బందులకు గురి చేసిన మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మైనారిటీల ద్రోహిని ఖాదర్ నవాజ్ ఖాన్ ఈద్గా కమిటి సభ్యులు పేర్కొన్నారు. గురువారం స్దానిక ఈద్గాలో కమిటి సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆదాల తన అల్లుడు పెట్రోల్ బంక్ ఏర్పాటుచేసుకునేందుకు ఈద్గా స్థలాన్ని ఖాజేసే ప్రయత్నం చేసి ఇది స్దానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేస్తునట్లు తమ వద్ద మోసపూరిత మాటలు ఆదాల చెప్పటం జరిగిందన్నారు. ఈ విషయాన్ని గమనించిన మైనారిటీలో ఎమ్మెల్యే కోటంరెడ్డికి అండగా నిలిచి ఎన్నికల్లో విజయం సాధించేలా చేయటం జరిగిందని గుర్తుచేశారు. ఆలాగే రూరల్ పరిధిలో పోలీసు కాలనీ, ఎస్సీ కాలనీ, హరిజన,గిరిజన కాలనీల్లో పార్కుల స్దలాలు కూడా అన్యాక్రంతం అవుతున్నా పట్టించుకోని ఎమ్మార్వో తాము తమ స్దలంలో ఈద్గా నిరా ణం చేపడితే మాత్రం ఇబ్బందులకు గుర్తిచేశారన్నారు. మైనారిటీలపై జరుగుతున్న అన్యాయాన్ని స్దానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారద్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు తీసు కువెల్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేయనున్నామన్నారు. మైనారిటీలకు ఎ సమస్య వచ్చినా తమ ఎమ్మెల్యే కోటంరెడ్డి అందుబాటులో ఉంటారేని తాము ఎప్పటికి విశ్వసిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆషిక్, అలీఖాన్, రఫీ, షఫీ, రియాజ్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గికరణపై సుప్రింకోర్టు తీర్పుతో ధర్మం గెలిచింది



**రాపూరు,ఆగష్టు1ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా దేశ అత్యుత్తమ న్యాయస్ధానం తీర్పు ఇవ్వడంతో ధర్మం గెలిచినట్లుయిందని యంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిది గోవిందు రంగయ్య మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రిం కోర్టుతీర్పు ఇవ్వడంతో మండలంలోని సైదాదుపల్లి గ్రామంలో యంఆర్‌పిఎస్ నాయకులు,కార్యకర్తలు యంఆర్‌పిఎస్‌వ్యవస్ధాపకుడు మంద కృష్ణ మాదిగ చిత్రపఠానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ చేసుకునే హక్కు రాష్టాలకు వుందని దేశ అత్యుత్తమ న్యాయస్ధానం తీర్పు ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని 30 సంవత్సరాల మాదిగల పోరటం నేడు పలించిందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించినఘనత యంఆర్‌పిఎస్ వ్యవస్ధాపకుడు మందా కృష్ణ మాదిగదేనన్నారు.ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటించినదేశ ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయనధన్యవాదాలు తెలిపారు.2004లో రాష్టాలకు ఎస్సీ వర్గీకరణ చేసే హుక్కు లేదని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పుడుఆ తీర్పు సరికాదని వర్గీకరణ చేసుకునే అధికారం రాష్టాలకు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పును దళిత సమాజం అందరూ స్వాగతించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగయ్య, మండలనాయకులు శినయ్య, యూత్ నాయకులు మనోహర్,కె.రమణయ్య, చలమయ్య,జయరామయ్య తదితరులున్నారు.

## వాహనదారులు తప్పనిసరిగి రవాణా నిబందనలు పాటించాలి



**రాపూరు,ఆగష్టు1ప్రభాతవార్త** వాహనదారులు తప్పని సరిగా రవాణా శాఖ నిబంధనలు పాటించాలని నెల్లూరు అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇనస్పెక్టర్ కె.విఘ్నేష్ లాల్ తెలిపారు. బుదవారం ఆయన రాపూరులోని మద్దెలమడుగు సెంటర్‌లో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని, ట్యాక్స్ చెల్లించని పలు వాహనాలను గుర్తించి కేసులునమొదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పని సరిగా వాహనానికి సంబందించినఫిట్‌నెస్ సర్టిఫికేట్,ట్యాక్స్,ఇన్సూరెన్స్ పత్రాలు పోంది వుండాలన్నారు. వాహనం నడిపే డ్రైవర్‌కు తప్పని సరిగా లైసెన్స్ కలిగి వుండాలన్నారు. లేని పక్షంలో కేసులు నమొదు చేస్తామని హెచ్చరించారు. వాహనదా రులందరూ తప్పని సరిగి క్రమం తప్పకుండా ట్యాక్స్ చెలించి రవాణా శాఖకు సహకరించాలని కోరారు.

## ఎన్‌టిఆర్ భరోసా ఫింఛన్‌లు పంపిణీ



**రాపూరు,ఆగష్టు1ప్రభాతవార్త** ఎన్టీఆర్ సామాజిక భద్రతా ఫింఛన్‌లు ఆగష్టు 1వ తేది గురువారం 97.63 శాతం మందికి రాపూరుమండలంలో పంపిణీ చేసినట్లు యంపీడీఓ గంగయ్య తెలిపారు. ఉదయం 6 గంటల నుండే సచివాలయం సిబ్బంది,అంగ న్వాడీ సిబ్బంది ఈ పంపిణీలో పాల్గోన్నారన్నారు. వీరితో పాటు స్ధానికంగా వుండే తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పాల్గోని ఫింఛన్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 6572 ఫింఛన్‌లువివిధ రకాలకు చెందినవి వుండగా అందులో 6416 మందికి ఒక్క రోజే పంపిణీ చేయడం జరిగిందని మిగిలిన 156 మందికి గురువారం పంపిణీ చేస్తామని తెలిపారు.

## కామాక్షతాయికి ఆషాడమాసం సారె సమర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి




**బుచ్చి ఆగష్టు 1 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆషాడమాసం సారె సమర్పించారు. ఈ సందర్బంగా ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి,అర్చకులు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీమల్లికార్జునస్వామికి,కామాక్షితాయికి ఎమ్మెల్యే దంపతుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారికి ఆషాడమాస సారె సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు కామాక్షితాయికి ఆషాడమాస సారె ఈ సంవత్సరం నుండే ప్రారంభంచడం జరిగిందని, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. వచ్చే సంవత్సరం ఆషాడ మాసం సారె కార్యక్రమాన్ని జొన్నవాడ కామాక్షిమ్మ తల్లికి అద్భుతంగా చేస్తామని తెలిపారు. విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్నట్లు చేస్తామని అమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గోని అమ్మవారికి సారె తీసుకొని వచ్చారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కళ్యాణ్‌రెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, జిల్లా రైతు సంఘం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎంవి శేషయ్య, బిసి నాయకులు బత్తల హరికృష్ణా, సూరా శ్రీనివాసులురెడ్డి విజంం రామానాయుడు, తాళ్ళ నరసింహస్వామి, కోటంరెడ్డి సురేష్‌రెడ్డి, నాగిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి, మండల ఉపాద్యాక్షురాలు నాగిరెడ్డి కీర్తనరెడ్డి, నెల్లూరు పూర్ణిమరాదా, రేబాల సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ మాజీ జడ్‌పిటిసి మెంబర్ పుట్టా ధనలక్ష్మీ, సుమలత, జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య,కడివేటి హరికుమా ర్‌రెడ్డి, వల్లూరు శ్రీనివాసులు,దశరద్,లఘంతోటి మస్తానయ్య, పురిణి హరినాద్ పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## రాజధానికి దివ్యాంగుడి దాతృత్వం



**నెల్లూరు రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నెలబెట్టుకుంటూ అవ్వతాతలతో కలిసి దివ్యాంగులకు ఆరు వేలు పెంచిన పెన్షన్ అందించడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. నెల్లూరు రూరల్‌లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్వయంగా వెళ్లి అవ్వదాతలకు నెల్లూరు రూరల్‌లో పింఛన్ అందించారు. ఈ నేపథ్యంలో ఓ దివ్యాంగుడుకు కూటమి ప్రభుత్వం అందించిన ఆరు వేలు రూపాయిలు పింఛన్ అందించడంతో చీర్ల బాబు యాదవ్ అనే దివ్యాం గుడు తనకు అందించిన పెన్షన్‌లో నుండి 3 వేల రూపాయిలు అమరావతి రాజధాని అభివృద్ధికి నా వంతు సాయం అంటూ రూరల్ ఎమ్మెల్యేకి అందించారు. రాజధాని ప్రాంత రైతుల చేసిన ఉద్యమంలో వారికి అండగా నిలిచిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విధానం నచ్చిందని తెలిపారు. అందుకే అమరావతి రాజధాని అభివృద్ధికి నా వంతు సాయంగా 3 వేల రూపాయిలు విరాళం ఇస్తున్నట్లు చీర్ల బాబు యాదవ్ తెలిపారు. దివ్యాంగుడైన నేను సైతం అమరావతి అభివృద్ధికికాంక్షిస్తూ విరాళం అందించిన బాబు యాదవ్‌ను రూరల్ ఎమ్మెల్యేకోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అభినందించారు.

## పేదల కళ్లల్లో సంతోషం చూస్తున్నాం



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ప్రతి నెల 1వ తేది వారింటికే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడంతో పేదల కళ్లల్లో సంతోషం చూస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో గురువారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకే ఈ పంపిణీ కార్యక్రమం జరుగుతుండగా ఎమ్మెల్యే టీడీపీ నాయకులతో కలిసి స్వయంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరించి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి దానిని నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే అన్నారు. అటువంటి నాయకుడి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. తాను పెత్తనం చేసే నాయకురాలిని కాదని, కేవలం ప్రజలకు సేవ చేసే సేవకురాలినే అన్నారు. ప్రజలతో మమేకమైతే వారి సమస్యలు తెలుసుకోవచ్చనే ఉద్దేశంతోనే క్షేత్రస్థాయిలో ప్రజల్లో తిరుగుతూ వారి ఆకాంక్షలను తెలుసుకోగలుగుతున్నామన్నారు. ప్రజలు కూడా సమస్యలు పరిష్కరించే వారినే ఎన్నుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అనంతరం గుమ్మలదిబ్బ హైస్కూల్‌ను పరిశీలించి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఆశించిన మేర లేదని చిన్నారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తాను మరలా ఆకస్మికంగా వస్తానని, భోజనం విషయంలో తగిన నాణ్యతను పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంతకుముందు ఊరి పొలిమేర నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పూలవర్షంతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో రామాంజనేయులు, ఇన్‌ఛార్జి తహసీల్దార్ ఇలియాజ్, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, లేగుంటపాడు, కోవూరు, వేగూరు గ్రామ సర్పంచ్‌లు రాజగోపాల్‌రెడ్డి, యాకసిరి విజయ, అమరావతి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, సీనియర్ టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, బాల రవి, సుబ్బానాయుడు, శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, విమలమ్మ, రవీంద్రరెడ్డి,ఆత్మ మాజీ చైర్మన్ కొల్లారెడ్డి సుధాకర్‌రెడ ఎంపీటీసీ సభ్యులు కొల్లారెడ్డి సునీల్‌రెడ జనసేన నేతలు శ్రీనివాసులురెడ్డి, మున్వర్‌బాషా, అల్తాఫ్, బీజేపీ నాయకులు సుబ్బారావు, చక్రవర్తి, శ్రీనివాసులురెడ్డి,పంచాయతీరాజ్ , ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు పరమేశ్వరలింగం, వెంకటేశ్వర్లు, జగదీష్, మాధవయ్యలతో పాటు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## రాష్టానికి మంచి రోజులు వచ్చాయి : సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త :** వైసిపి పాలన రాష్ట్రంలో దుర్మార్గంగా సాగిందని దాన్ని ప్రజలు తిప్పి కొట్టి ఇంటికి పంపించారని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గురువారం ముత్తుకూరు మండలంలోని పొట్టింపాడు, వల్లూరు, దమ్మాయపాలెం, దువ్వూరువారిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైసిపి పాలనలో ప్రజలు చితికి వేసారిపోయారని దీంతో రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం జరిగిందని, అలాగే కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి వాగ్దానాలు ఇచ్చిందో వాటిని నిర్వహిస్తున్నామని అన్నారు. టిడిపి నాయకులు పైన వైసిపి నాయకుల దాడులు ఎక్కువే అని ఇంక సహించేది లేదని ఏ ఒక్క టిడిపి కార్యకర్తపైన దాడులు జరిగితే ఇంకా సహించేది లేదని అన్నారు. వ్యవస్థల జోలికి వచ్చి దోపిడి చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేయలేదని ఆయన అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం భారీ స్థాయిలో అవినీతి జరిగిందని దానిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి సిబిఐ ఎంక్వయిరీ చేయిస్తామని ఆయన అన్నారు. అవ్వతాతల కళ్ళల్లో ఆనందం ఈ రోజు చూడడం చాలా సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు 4000 రూపాయిలు పెన్షన్ వారి చేతిలో పెట్టడంతో చాలా అభినందనీయమన్నారు. ముత్తుకూరు మండలంలో ఐదు కోట్ల రూపాయిల వరకు పెన్షన్ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, బొమ్మి సురేంద్ర, తిరుపతి పార్లమెంట్ నాయకులు కొత్తపల్లి రమేష్ శర్మ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, మైనార్టీ నాయకులు అబ్దుల్ షఫీ ఉల్లా, అక్కయ్య, ఏడుకొండలు, బీసీ సెల్ నాయకులు పల్లికొండ సీనయ్య, వేల్పుల నాగార్జున, నరసారెడ్డి, పర్వతాలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.వి.నారాయణ వర్ధంతిలో పాల్గొన్న డాక్టర్ నాయుడు



**కావలి రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త** హైకోర్టు న్యాయవాది, సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు స్వర్గీయ మువ్వల వెంకట నారాయణ మొదటి వర్ధంతి వేడుకలు జలదంకి మండలం జమ్మలపాళెంలోని కందుకూరి గార్మెంట్స్ ఎదురుగా వున్న వసుధ గార్డెన్స్‌లోని ఆయన సమాధి వద్ద గురువారం ఘనంగా జరిగాయి.మువ్వల కుమారులు సాఫ్ట్‌వేర్ మువ్వల వెంకట సునీల్, హైకోర్టు న్యాయవాది మువ్వల రవీంద్రల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, స్వర్ణాంధ్ర ఎంటర్‌ప్రైజెస్ అధినేత బండారు మహేష్‌నాయుడు తదితర నేతలు మువ్వల నారాయణ సమాధి వద్ద పూలు వుంచి ఘనంగా నివాళులర్పించారు. మువ్వల వెంకట నారాయణ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాయుడు వైద్యశాల పిఆర్వో అక్కిలిగుంట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**వింజమూరు, ఆగస్ట్ 1, ప్రభాతవార్త** :వింజమూరులోని అంకాలమ్మతల్లి తోపులో వేంచేసియున్న గ్రామదేవత అంకాలమ్మ తల్లి ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

## పెన్షన్ దారుల చిరునవ్వులే - కూటమి ప్రభుత్వానికి దీవెనలు



**వింజమూరు, ఆగస్ట్1, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పెన్షన్ దారుల చిరునవ్వులే కూటమి ప్రభుత్వానికి దీవెనలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం వింజమూరు పట్టణంలోని పోస్టాఫీసు వీధిలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక టిడిపి నాయకులు, అధికారులతో కలసి ఎమ్మెల్యే పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని, కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని , నేడు రాష్ట్ర ఆర్థిక పరిస్థి తులను చక్కదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. వ్యవస్థలను గాడిలోపెట్టి సమర్ధవంతమైన పాలనను అందించాలనే లక్ష్యంతో చంద్రబాబు పనిచేస్తూ ఇతర ఎమ్మెల్యేలు, అధికారులతో కూడా అదే విధంగా పనిచేయిస్తున్నారన్నారు. ఉదయగిరి నియోజకవర్గానికి గత ప్రభుత్వ పాలనలో తీవ్రఅన్యాయం జరిగిందన్నారు. గతంలో మంజూరైన ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథ కాన్ని నిర్వీర్యం చేయడంతో నేడు 1500కుటుంబాలకు మినరల్ వాటర్ అందించే విధానం లేకుండా పోయిం దన్నారు. గతంలో 5కోట్లు ఖర్చుచేసి ఉంటే వేల కుటుంబాలకు అందించే వీలుండేదన్నారు. నేడు సుజల స్రవంతి ద్వారా నీరు అందించాలంటే సుమారు 12కోట్లు రూపాయలు అదనంగా ఖర్చుచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కరోజులోనే 97శాతం పెన్షన్లు అందించగలిగామని , వింజమూరులో 96శాతం పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను అహర్నిశలు కష్టించి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని, భవిష్యత్తులో అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, సర్పంచ్ సృజన,యువ నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, కోడూరు నాగిరెడ్డి,జూపల్లి రాజారావ్, వనిపెంట సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు గురజాలవెంకటరమణయ్య, ఎంఎస్‌నాయుడు,కాకర్లవెంకట్, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, నీలంపెరుమాళ్ళు, పాములపాటి మాల్యాద్రి, కర్నం శ్రీనివాసులు,దాట్ల కృష్ణారెడ్డి, తిరుపతాచారి, ఎంపిడిఒ రాజేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అతిసార ప్రబలకుండా చర్యలు చేపట్టండి



**చేజర్ల ఆగష్టు 1 ప్రభావార్త** అతిసార వ్యాధి ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పెంచలయ్య సూచించారు.చేజర్ల మం డలం పాదేరు గ్రామంలో గత వారం రోజులుగా అతిసార గుప్పె ట్లో విలవిలలా డుతున్న అనే వార్త కధనం వార్త దినపత్రికలో గురువారం ప్రచరితం కావడంతో స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య పాదేరు గ్రామాన్ని పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతు అతి సార వ్యాధి ఏలా సోకిందో గ్రామ స్తు లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గత వారం రోజుల నుండి గ్రామంలో మెడికల్ క్యాంపు లో వైద్యం అందిస్తున్నటు వంటి వ్యాధి గ్రస్తుల రికార్డులు పరిశీలించారు. అతిసార వ్యాధి వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అతిసార వ్యాధి తగ్గే వరకు గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని సూచించారు.గ్రామంలో మరుగుదొడ్లు లేనందువల్ల ఆరుబయట మలవిసర్జన చేయడంతో గ్రామంలో అతి సార ప్రబలిందని అన్నారు.పారిశుద్ద్యం పై సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరా రు. చిత్తలూరు వైద్యాధికారి నవీన్‌రెడ్డి,వైద్యాధికారిణి డాక్టర్ మొహతాబ్ వైద్యసిబ్బంది పాల్గోన్నారు.

**చేజర్లలలో తల్లిపాల వారోత్సవాలు** మండలకేంద్రమైన చేజర్లలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది,అంగన్‌వాడీ వర్కర్లు పాల్గోన్నారు.

## హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు దారాకు డాక్టరేట్ ప్రదానం



**కావలి రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌కు చెందిన సామాజిక కార్యకర్త, డాక్టర్ బి.ఆర్.అంబేద్కరిస్ట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు దారా శ్రీనివాసులకు ఆయన చేసిన సామాజిక సేవలను గుర్తించి క్రీస్తులో సంపూర్ణ ఎవేంజికల్ మిషన్, ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ , విజయ్ హెల్పింగ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సురేష్‌కుమార్ చేతుల మీదుగా దారా శ్రీనివాసులు డాక్టరేట్ అందుకున్నారు. దారా శ్రీనివాసులు విద్యార్థి దశలోనే విద్యార్థి నాయ కుడుగా, చదువు పూర్తయిన తర్వాత ప్రైవేట్ ఉద్యోగంలో చేరి రాజకీయంగా పంచాయతీ బోర్డు అధ్యక్షుడుగా పోటీ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మృతి చెందిన తర్వాత వైఎస్ఆర్ యువసేన స్థాపించారు. జానపద కళాకారుల కావలి డివిజన్ అధ్యక్షుడుగా, కావలి మేకప్ ఆర్టిస్టుల అధ్యక్షులుగా, భారతీయ జనతా పార్టీలో సాంస్కృతిక శాఖ జిల్లా కార్యదర్శిగా, జిల్లా కన్వీనర్‌గా, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులుగా, జిల్లా ఉపాధ్యక్షులుగా, స్వేరో స్టేట్ ఎంప్లాయిస్ యూనియన్ స్పోక్స్‌పర్సన్‌గా, ఎల్‌ఐసి ఏజెం ట్ల యూనియన్ నాయకుడుగా దారా శ్రీనివాసులు సేవలు చేశారు. కరోనా కష్టకాలంలో కావలి, పరిసర కళాకారులకు, మేకప్ ఆర్టిస్టులు ఎంతోమందికి తనవంతు సేవలు అందించారు. దారా శ్రీనివాసులకు డాక్టరే ట్ లభించడం పట్ల ఆయన సన్నిహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దారా మాట్లాడుతూ నా సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రదానం చేయుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, ఆగస్టు 1 ప్రభాతవార్త** కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా ప్రాథమిక, ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించి ప్రజల ప్రశంసలు పొందాలని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణ వైకుంఠపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కావలి ఎమ్మెల్యే కావ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలోని అన్ని గదుల్ని నకసిక పర్యంతం పరిశీలించారు. వైద్య సేవలు అందిస్తున్న తీరును డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను ఛేదించాలన్నారు. ఎటువంటి ఫిర్యాదులు అందకూడదన్నారు. ఎమ్మెల్యే కావ్య వెంట పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, కాపునేత దేవరకొండ శ్రీనివాసులు, ఎన్డీఏ కూటమి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉంది:ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి,ఆగష్టు 1,ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో దళితుల రిజర్వేషన్ మీద అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ దళితులు సంబరాలు చేసుకున్నారు .ఉద యగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచా రంలో భాగంగా దళితుల రిజర్వేషన్ మీద పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారని అలాగే మాటకు కట్టుబడి టిడిపి పార్టీ దళితుల రిజర్వేషన్ ప్రక్రియ మీద తన మాటను నిలబెట్టుకున్నదని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రిందట నాటి ఉమ్మడి ముఖ్య మంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదం చేశారని ఎమ్మార్పీఎస్ అధినాయకులు మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగా దళితుల అభివృద్ధికి దోహదపడే విధంగా ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు.దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలుగుదేశం పార్టీ ముఖ్య ఉద్దేశమని వారి అభ్యున్నతికి అన్ని విధాలుగా అన్ని రంగాలలో వారికి చేయూతనివ్వడానికి తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సన్నద్దగా ఉందని అన్నారు.నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బట్టి తెలుగుదేశం పార్టీ కార్య చరణ రూపొందిస్తుందని అందుకు అనుగుణంగా పార్టీ నాయకత్వంలో పనిచేస్తామని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబబు నాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నారని రాష్ట్రం అభివృద్ధి చెందే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## దివంగత ప్రముఖ హైకోర్టు న్యాయవాది
## మువ్వల వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, ఆగస్టు 1 ప్రభాతవార్త** కావలికి చెందిన దివంగత ప్రముఖ హైకోర్టు న్యాయవాది మువ్వల వెంకట నారాయణ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కావలి సమీపాన జమ్మలపాళెంలో వసుధ గార్డెన్స్‌లో మువ్వల సమాధి వద్ద ఎమ్మెల్యే కావ్య పూలమాల వుంచి నివాళులర్పించారు. మువ్వల సతీమణి హైకోర్టు న్యాయవాది మువ్వల సత్యవతి, కుమారుడు మువ్వల రవీంద్ర, హైకోర్టు న్యాయవాదులతో ఎమ్మెల్యే మాట్లా డారు. టిడిపి సీనియర్ నేతగా, ప్రముఖ న్యాయవాదిగా అందరి మన్ననలు పొందారని, మంచికి, మానవ త్వానికి మారుపేరుగా దివంగత నేత మువ్వల వెంకట నారాయణ నిలిచారని ఎమ్మెల్యే కావ్య కొనియాడారు. ఎమ్మెల్యే వెంట కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, టిడిపి నేతలు, న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, శ్రీధర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు.






## గణేష్ నిమర్జన ఘాట్‌ను పరిశీలించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, ఆగస్టు1 ప్రభాతవార్త– విద్య** నగరంలోని స్దానిక ఇరు కళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం,నెల్లూరు చెరువులోని గణేష్ నిమర్జన ఘాట్‌లను రాష్ట్ర పుర పాలకశామ మంత్రి పొంగూరు నారాయణ స్దానిక శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతు సెప్టెంబరు 7నుండి 11వ తేదీ వరకు ఐదురోజులపాటూ నగరంలో గణేష్ ఉత్సవాలు జరుగనున్నాయన్నారు. ఈ ఉత్సవాలకు గనేష్ ఘాట్, ఎన్టీఆర్ నెక్లెస్స్ రోడ్డును పూర్తిస్దాయిలో అబివృద్ది చేయనున్నామన్నారు. ఇందుకోసం నుడాకు, కార్పోరేషన్ కమిషనర్ సూర్యతేజకు ఆదేశాలుజారీ చేశారు. ప్రజలు అందరూ పండుగ ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేందుకు అవసరమైన అన్నీ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు పి.సత్యనారాయణ, పి.సురేంద్రరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఎంశీధర్‌రెడ్డి, మండ్ల ఈశ్వరయ్య, యశ్వంత్, విజయ్‌కుమార్, మెహనరావు, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజాప్రభుత్వం : ఎమ్మెల్యే



**కందుకూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త** నియోజకవర్గంలో పింఛన్ అందుకున్న వృద్దులు, వికలాంగుల ముఖాల్లో సంతోషం చూస్తే తనకు ఎంతో ఆనందమని పించిందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు అర్బన్, లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల పరిధిలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం పాల్గొన్నారు. స్వయంగా లబ్దిదారులకు పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గొప్ప పరిపాలన దక్షుడని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో పింఛన్ దారుల కష్టాలు తీరాయని, నేరుగా ఇంటికే నగదు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఇది గొప్ప శుభపరిణామమని తెలిపారు. సచివాలయాల ఉద్యోగులు ద్వారా పంపిణీకి ఆదేశాలు జారీ చేయడంతో ఉదయం అయ్యే సరికి వృద్దులకు పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. దీంతో వృద్దులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం లబ్దిదారులను అష్టకష్టాలు పెట్టిందని, అంత వరకు వాలంటీర్లతో నగదు అందించి చివరి మూడు నెలల్లో బ్యాంకుల చుట్టూ తిప్పిందని, ఆ నెపాన్ని అప్పటి ప్రతిపక్షాలపై నెట్టేసిందని తెలిపారు. ఎట్టకేలకు వైసీపీరాక్షస పాలన అంతమొందడంతో తమ కష్టాలు తీరాయని వృద్దులు, వికలాంగులు నుంచి హర్షాతికేరాలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛన్ల పెంపుపైనే తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. ఒకటో తేదీన సచివాలయాల ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇస్తున్నారని చెప్పారు. జగన్‌రెడ్డి పాలనలో దఫాలుగా రూ.250 పెంచుతూ అవ్వాతాలను తీవ్ర మనోవేదనకు గురి చేశారన్నారు. తాజాగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత వృద్దులకు అమాంతం రూ.4వేలు చేశారని దివ్యాంగులకు రూ.6వేలు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15వేలు అందిస్తున్నట్లు చెప్పారు. కందుకూరు పట్టణం 9వ వార్డు ఆదిఆంధ్ర కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశారు. కందుకూరు అర్బన్ పరిధిలో 6,240 మందికి ఈ రోజు పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కేవీ కృష్ణారెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, వార్డు అధ్యక్షులు చేవూరి రమేష్, పార్టీ నాయకులుచదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీను, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, అల్లం వెంకటేశ్వర్లు, వడ్డేళ్ల రవిచంద్ర, ఉచ్చులూరి సుబ్బారావు, మహర్షి శ్రీను, రాయపాటి శ్రీనివాసరావు, పులి నాగరాజు, నల్లూరి సుబ్బారావు, రమేష్, వార్డు నాయకులు, వివిధ కమిటీల్లో సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. **లింగసముద్రంలో:** మండల కేంద్రమైన లింగసముద్రంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో పూజల అనంతరం, ఆ ప్రాంతంలో పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో 5,332 మంది లబ్దిదారులకు సుమారుగా 2.22 కోట్ల రూపాయలు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, వేముల గోపాలరావు, కందుకూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముళ్ళమూడి మాల్యాద్రి, గాలంకి ప్రసాద్, జనసేన నాయకులు కొనిదల శ్రీనివాసులు, నాయకులు ఘట్టమనేని లక్ష్మీ నరసింహం, సోమినేని తిరుమలరావు, నల్లమోతు రవీంద్ర, గురజాల బెంజిమెన్, ర్ధాకుల బాబు, దేవకి సుబ్రహ్మణ్యం, చిరుతోటి బాలకోటయ్య, పూరిమెట్ల బాలకోటయ్య, వివిధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీలో అన్‌రిజిస్టర్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ ఎన్ని..?



**నెల్లూరు రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త** : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురువారం లోక్‌సభలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై ప్రశ్నలు వేశారు. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనై జేషన్ 73వ రౌండ్ సర్వే ప్రకారం దేశంలో 25 లక్షల రిజిస్టర్ కాని, అసంఘటిత ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలు ఉన్నాయన్నది వవాస్తవమేనా, 73వ రౌండ్ తర్వాత ఏదైనా సర్వే జరిగిందా అని ఆరా తీశారు. అలాగే దేశంలో అత్యధికంగా 1.5 లక్షలకు పైగా నమోదు కాని ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్లు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయన్నది నిజమేనా ఉంటే నెల్లూ రు జిల్లాలో ఎన్ని యూనిట్లు ఉన్నాయని ప్రశ్నించారు. పిఎం ఫార్మలై జేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీమ్‌తో పాటు ఇతర పథకాల కింద ప్రయోజనాలు పొందేందుకు వీలుగా అన్ రిజిస్టర్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ రిజిస్టేషన్ చేసుకునేలా ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు తెలియజేయాలని కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ 73వ రౌండ్ ప్రకారం దేశంలో 24,59,929 నమోదు కాని, అసంఘటిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయన్నారు. 73వ సర్వే తర్వాత 2021 - 22, 2022 - 23 సంవత్సరాల్లో మరో రెండు సర్వేలు నిర్వహించబడ్డాయన్నారు. దేశంలో అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 3,50,883 యూనిట్లు, ఆంధ్రప్రదేశ్‌లో 1,54,330 యూనిట్ల అన్‌రిజిస్టర్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ ఉన్నాయన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ కృషి చేస్తోందన్నారు. అమలు చేస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించడానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగం కోసం అఖిల భారత స్థాయి సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ఫెయిర్‌లు, ఎగ్జిబిషన్‌లను నిర్వహించడం, సహస్పాన్సర్ చేయడం వంటివి చేస్తుందన్నారు. దీనికి అదనంగా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు, అనుబంధ కార్యకలాపాల యొక్క వివిధ అంశాలను అంచనా వేయడానికి, మదింపు చేయడానికి, రోడ్ షోలను నిర్వహించడానికి, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయడానికి, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడిదారులను ప్రోత్సహించడానికి ఫెసిలిటేషన్ కార్యకలాపాలను నిర్వహించడానికి మంత్రిత్వ శాఖ సర్వేలు నిర్వహిస్తుందని చెప్పారు.

## ఎస్పీతో బేటి అయిన కోవూరు ఎమ్మెల్యే



**నెల్లూరు క్రైం, ఆగస్టు 1, ప్రభాతవార్త** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు ఎస్పి కృష్ణకాంత్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం పొదలకూరు రోడ్డులోని ఎస్పి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. కోవూరు నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రముఖ పర్యాటక కేంద్రమైన మైపాడు బీచ్ వద్ద సెలవు దినాల్లో అదనపు భద్రతపై చర్చించారు. కోవూరులో మహిళల సంరక్షణపై తక్షణమే స్పందించేలా కింది స్థాయి పోలీసు అధికారులను ఆదేశించాలని కోరారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని కోరారు. ఎస్పీని కలిసిన వారిలో టిడిపి నాయకులు, దువ్వూరు కల్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి బెజవాడ వంశీకృష్ణారెడ్డి, జెట్టి రాజగోపాల్ రెడ్డి, మదన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

## నేడు మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి రామాయపట్నం పోర్టు సందర్శన

**నెల్లూరు అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త** రాష్ట్ర రహదారులు, భవనముల శాఖ, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి శుక్రవారం రామాయపట్నం పోర్టును సందర్శించనున్నారు. ఈ నెల 2వ తేదీ ఉదయం 11.30 గంటలకు మంత్రితో పాటు ఆ శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, మారిటైం బోర్డు సిఇవో సివి ప్రవీణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఇతర అధికారులతో కలిసి రామాయపట్నం పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పరిశీలిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు రామాయపట్నం పోర్టు నుంచి బయలుదేరి 2.45 గంటలకు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ చేరుకుని ఫిషింగ్ హార్బర్‌లో జరుగుతున్న పనులను పరిశీలిస్తారు. అనంతరం అక్కడ నుంచి విజయవాడ వెళ్తారు.